www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



4 లో.

**రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి**

యాదాద్రి భువనగిరి | సోమవారం 29, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 218 | పేజీలు: 08 | వెల: 5/-

## నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు..

# సాగునీటి ప్రాజెక్టులపైనే చర్చ!

- పాలమూరు-రంగారెడ్డిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ గరంగరం
- కేసీఆర్ సభకు వస్తే సాగునీటిపై చర్చకు సిద్ధమన్న సీఎం
- తామూ చర్చకు సిద్ధంగానే ఉన్నామన్న కేటీఆర్, హరీశ్
- సభను హుందాగా న డుపుతాం: మంత్రి శ్రీధర్‌బాబు
- సర్కార్ వైఫల్యాల్ని ఎండగడతాం: బీజేపీఎల్పీ నేత ఏలేటి
- నేటి సభలో మొదట డిప్యూటీ స్పీకర్ ఎన్నిక
- పలు బిల్లులను సభ ముందుంచనున్న ప్రభుత్వం
- ఇటీవల మరణించిన మాజీ సభ్యులకు సంతాపాలు
- ఆపై జనవరి 2కు వాయిదా.. అనంతరం బీఏసీ భేటీ

**హైదరాబాద్,డిసెంబర్ 28 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో సాగునీళ్ల అంశంపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ అంశంపై కొద్దిరోజులుగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఈ క్రమంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నీటి కేటాయింపులు, ప్రాజెక్టులు తదితర అంశాలపై సభలో కూడా చర్చ జరగనుంది. ఇందుకోసం ప్రభుత్వం అన్ని వివరాలను సిద్ధం చేస్తోంది. ప్రధానంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కీలక చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుపై సభలో ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు తెలిసింది. రాష్ట్ర ఏర్పాటు









తర్వాత గత పదేళ్లలో చేపట్టిన కొత్త నీటిపారుదల ప్రాజెక్టులు, వాటికోసం చేసిన ఖర్చు, తద్వారా ఎంత ఆయకట్టుకు నీళ్లు అందాయన్న వివరాలతో పాటు కృష్ణా, గోదావరి జలాల్లో ఏపీ, తెలంగాణకు కేటాయింపులు, అందుకు సంబం?ధించిన ఒప్పందాలు సభలో చర్చకు రానున్నట్లు సమాచారం. ఒకరోజు మొత్తం ఈ అంశంపై చర్చకే కేటాయించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ చాలాకాలం తర్వాత సభకు వచ్చే అవకాశం ఉండటంతో సాగునీటి అంశాన్ని లోతుగా చర్చించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'అధికార పార్టీ తోలు తీస్తాం. సాగునీటి విషయంలో నిజాలు నిగ్గు తేలుస్తాం' అంటూ బచావత్ ట్రిబ్యునల్ అంశాన్ని లేవనెత్తారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అంతే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే నీళ్ల కేటాయింపులపై అన్ని విషయాలు చర్చిద్దామని సవాల్ విసిరారు. దీంతో సమావేశాల్లో కూడా వాడివేడి చర్చ తప్పదని భావిస్తున్నారు.

**డిప్యూటీ స్పీకర్ ఎన్నికతో మొదలు..**

సోమవారం ఉదయం శాసనసభ ప్రారంభం కాగానే మొదట డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఆ వెంటనే పలు బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. ఇటీవల ప్రభుత్వం జారీచేసిన పలు ఆర్డినెన్స్‌లకు సంబంధించిన బిల్లును సభ ముందు ఉంచనున్నారు. తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (అమెండ్ మెంట్) బిల్లు–2025తోపాటు తెలంగాణ మునిసిపాలిటీస్ చట్ట మిగతా 5లో..



## కొత్త సర్పంచ్‌లు మొదటి గ్రామ సభలో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని

# నిరసిస్తూ తీర్మానం చేయాలి

- గాంధీ,నెహ్రూ,ఇందిరా గాంధీల పేర్లు లేకుండా చేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుంది
- ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్రాల పై మరింత భారం మోపుతోంది
- కేంద్ర ప్రభుత్వ తీరుపై గ్రామగ్రామాన గాంధీ ఫోటోలతో నిరసనలు తెలియజేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి బిల్లులో చేసిన మార్పులపై రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ భవన్ లో మంత్రులు వివేక్ వెంకట్ స్వామి, అజారుద్దీన్ ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు తమ మొదటి గ్రామ సభలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ తిరిగి గాంధీజీ పేరు చేర్చాలని అన్ని గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేయాలని మంత్రి సూచించారు.

2004 లో యుపిఎ ప్రభుత్వంలో సోనియా గాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాడు ఉన్న పరిస్థితుల్లో 2004 కి ముందు ప్రభుత్వాల పనితీరు వల్ల ఏర్పడిన ఇబ్బందుల వల్ల సరిదిద్దడానికి ఆనాడు అనేక మంది మేధావులు ,సామాజిక వేత్తలతో చర్చలు జరిపి ఈ వారి సలహాలు సూచనలతో గ్రామీణ ప్రాంతాలను బతికించడానికి ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజల ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందులు లేకుండా వలసలు పోకుండా ఉండడానికి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి ప్రజల జీవితాలు మార్చిన ఈ పథకం దేశ రూపు రేఖలు మార్చిందని అభివర్ణించారు. 2014 ఎన్నికల్లో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరిస్తామని బీజేపీ ఎన్నికల్లో హామీ ఇచ్చి అది చేయకపోగా ఉన్న పథకానికి తూట్లు పొడుస్తుందనీ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసి జీ రామ్ జీ పేరు పెట్టీ గతంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించే దీనిని 60:40 నిధులు భరించేలా చేసి రాష్ట్రాల పై మరింత భారం వేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పథకంపై చేసిన బిల్లుల మార్పు పై వెనక్కి తగ్గాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి దేశ అభివృద్ధి నిర్మాణంలో మహోన్నత కార్యక్రమాలతో దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్లిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం గాంధీ, నెహ్రూ, ఇందిరా గాంధీల చరిష్మా చేరిపే యాలని చూస్తోందని వారు చేసిన సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థ ను ముందుచిందని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా అన్ని గ్రామాల్లో గాంధీ ఫోటోలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసనలు తెలిపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.



# మూడేళ్ల తర్వాత సీఎం కేసీఆరే!

- హామీలు ప్రశ్నిస్తే తిట్టే సీఎంను ఇప్పుడే చూస్తున్నాం
- సర్కారుపై మాజీ మంత్రి తలసాని ఫైర్
- మీ శ్రీనన్న ఎప్పుడూ జనంపక్షమే
- బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**హైదరాబాద్,డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** మూడు సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారంలో కి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వమేనని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్టలో మనోహర్ యాదవ్, అతని అనుచరులు సుమారు 100 మంది ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మిగతా 5లో..

# గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చిదిద్దండి

- ప్రజాస్వామ్యంలో గ్రామాలు బలంగా ఉంటేనే... రాష్ట్రాలు, దేశం అభివృద్ధి
- ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతతో పని చేయండి...
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** ప్రజల ముంగిటకు పౌర సేవలను చేర్చేలా గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని సర్పంచులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రక్రియలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామీణులకు మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో యూపీఏ హయాంలో ప్రారంభమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు

. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆదివారం శంషాబాద్ లోని కేవిఎల్ సీసీ ఫంక్షన్ హాల్ లో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో "గ్రామం"



అనేది పునాది వంటిదని, అది బలంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. పదవీ కాలం పూర్తయ్యేలోపు, "మా సర్పంచ్ మా గ్రామాన్ని పూర్తిగా మార్చేశాడు" అని ప్రజలు చెప్పుకునేలా పని చేయాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు అందేలా పారదర్శకంగా కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్వరాజ్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీలకు దండిగా నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కొత్త సర్పంచులపై బృహత్తర బాధ్యత ఉందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వారధిలా పని చేయాలన్నారు. గెలిచామనే గర్వంతో కాకుండా మిగతా 5లో..

# ప్రజాస్వామ్యం కోసం పురుడు పోసుకున్న కాంగ్రెస్

- 'ఎక్స్'లో సీఎం రేవంత్ పోస్టు

**హైదరాబాద్,డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** దేశ విముక్తి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పురుడు పోసుకున్న భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) 140 ఏళ్ల మైలురాయిని అధిగమించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు ఇదే రోజు ఒక శక్తిగా ఆవిర్భవించిన కాంగ్రెస్ ప్రస్థానం.. అచ్చంగా భారత ప్రజాస్వామ్య గమనాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టారు. సోనియా గాంధీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆమె రాజకీయ ప్రస్థానంలో సేవ, నిబద్ధత, నైతిక విలువలు



అంతర్భాగమని కొనియాడారు. పీవీ, మన్మోహన్‌ల ఎదుగుదల ఆమె ఘనతేనని.. సోనియా తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్లే దేశానికి గొప్ప నాయకత్వం లభించిందన్నారు. 'తెలంగాణలోని ఒక మారుమూల గ్రామం నుంచి సామాన్య కార్యకర్తగా ప్రస్థానం మొదలుపెట్టిన పీవీని దేశ ప్రధానిగా చూసే అవకాశం సోనియా నాయకత్వంలోనే సాధ్యమైంది. అలాగే గొప్ప ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్‌ను ప్రధానిని చేసి దేశాభివృద్ధికి కొత్త బాటలు వేశారు' అని పేర్కొన్నారు.



# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్లగొండ, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య)** బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు.ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్



ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్నీ తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు. పాఠశాల మిగతా 5లో..





# సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వలిగొండ, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో వలిగొండ నుండి మూటకొండూరు మండలం కాటేపల్లి వరకు నూతన ఆర్ అండ్ బి డబుల్ రోడ్డును ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ 140 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి– చిట్యాల రోడ్డు 180 కోట్లతో త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. 140 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీలు కొన్ని రోజులకే ముక్కలు ముక్కలుగా అవు తున్నాయి అని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలను పట్టించుకోవద్దు. కేసీఆర్ నేలకు 5 లక్షల జీతం తీసుకుంటూ ప్రజా సమస్యలు ఏవి పట్టించుకోలేదు. 24 నెల తర్వాత కేసీఆర్ మా లెక్కలు చూస్తా అంటున్నాడు. కేసీఆర్ మొదలు నీ బిడ్డ అడిగిన లెక్కలు చెప్పు. మా లెక్కలు మేము చెబుతాం. మొదలు మీరు కాళేశ్వరం లెక్కలు చెప్పాలి.ఉపాధి హామీ పథకం రాజ్యాంగం ద్వారా ఏర్పడిన దాన్ని మారిస్తే ఊరుకోం.ఉపాధి హామీపై జనవరి 5 నుంచి ఉద్యమిస్తాం అని తెలిపారు.

నూతనంగా ఎన్నికైన భువనగిరి వలిగొండ మండలాల సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ డిసిసి అధ్యక్షుడు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎన్ఆర్ఐ పైళ్ళ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## యూరియా బస్తకి యాప్ ఎందుకు..?

**-సీపీఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

**రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలు**



**అడ్డగూడూర్, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** సీపీఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ఆరుగాలం పండించే పంటకు గిట్టుబాటు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు రైతులను నిలువెల్లా దోపిడీ చేస్తున్నాయ్ అన్ని అన్నారు ,రాష్ట్రంలో యూరియా బస్తాలు తీసుకోవాలి అంటే అప్ ద్వారా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన పెట్టిందని అన్ని రైతులు ఆందోళన చెందుతున్నారు అన్ని అన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం సరిపోను యూరియా ఇవ్వలేని పరిస్థితిలో ఉండా అన్ని అన్నారు తక్షణమే ప్రభుత్వం పునరాలోచన చేసి అప్ నిబంధన తీసి రైతులకు సరిపడా యూరియా సకాలంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వంని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు గా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లంబట్ల శ్రీనివాసరావు, శీలం శ్రీనివాస్,చిత్తలూరి మల్లయ్య, బండి నర్సింహా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బహుజనులు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

**అడ్డగూడూరు, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** రానున్న ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీ, ఎస్టీ బీసీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రంలోని ఇటీవల స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన బీసీ సర్పంచులను



ఆత్మీయ సన్మానం చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలకు రాజకీయ నాయకులు బీసీలను జెండాలను మోయించుకుంటూ జిందాబాద్ లు కొట్టించుకుంటున్నారే తప్ప , రాజకీయంగా ఎదగనివ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలు మేల్కొని రానున్న ఏ ఎన్నికలు వచ్చినా జనరల్ స్థానాల్లో కూడా బీసీలు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు దేవేందర్ , మాజీ ఎంపీటీసీ బాకీ బాలయ్య, బీసీ నాయకులు బొమ్మగాని లక్ష్మయ్య వివిధ గ్రామాల సర్పంచులు పూజారి వసంత, సైదులు, రాచకొండ రమేష్, ఏనూతన ఉపేంద్ర , నాగరాజు, పోలిశెట్టి బాలశౌరి , కన్నెబోయిన లింగస్వామి, చుక్క బాబు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి


**వలిగొండ, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామం లో వెలిమినేటి శంకరయ్య గుండె పోటుతో మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు యాదాద్రి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. గ్రామ సర్పంచ్ సుక్క



ముత్యాలు, ఉప సర్పంచ్ గోదేటి సత్యం యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహ, మరియు వార్డ్ మెంబర్లు వేముల అనిల్ ,బాసాని శ్రీను, పులగాల మత్స్యగిరి రేఖ మచ్చగిరి ,కాంగ్రెస్ కార్యకర్తలు దామర అనంత చారి ,కొప్పుల బాలరాజు, పోలేపాక నర్సింహ, పిట్టల సుదర్శన్, సూరికంటి నాగిరెడ్డి ,తరటి అర్జున్, జీనుకల మచ్చగిరి, కొప్పుల మధు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ జ్యోతి విజయానంద్‌ను సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి

**వలిగొండ, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నర్సయ్య గూడెం సర్పంచ్ పసుల జ్యోతి- విజయానంద్ వార్డు మెంబర్లను, ఆర్ అండ్ బి ,



సినిటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాముల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా మన్ కీ బాత్ కార్యక్రమం ఏర్పాటు

**ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య.**

**కోరుట్ల, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మన్ కీ బాత్ 129 వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి హాజరయ్యారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్లో అందరు వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ తో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.మన్ కీ బాత్ 129 వ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు ఈ ఏడాది భారత్ ఎన్నో ఘన విజయాలు సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలిచిందని,నేటి భారత్ తన భద్రత విషయంలో రాజీ పడబోదని ప్రపంచానికి స్పష్టం చేసిందని పేర్కొన్నారు.ఈ ఏడాది ప్రారంభంలో మహా కుంభమేళాకు కోట్లాదిమంది తరలివచ్చారని,ఆ సంఖ్యను చూసి ప్రపంచం ఆశ్చర్యపోయిందని పేర్కొన్నారు.దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల పట్ల కూడా గొప్ప ఉత్సాహాన్ని చూపించారని చెప్పారు. అంతరిక్షయానంతో శుభాంశు శుక్లా దేశకీర్తిని మరింత పెంచారని కొనియాడారు.యువశక్తే భారత ప్రధాన బలమని స్టార్టప్, అగ్రికల్చర్, ఫిట్‌నెస్ అంశాల్లో యువత ఆవిష్కరణలు బాగున్నాయని ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సరికొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని మోదీ



సూచించారు.క్రీడల్లో భారత్ ఈ ఏడాది మంచి విజయాలు సాధించినట్టు తెలిపారు.పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ,మహిళల క్రికెట్ జట్టు మొదటి సారీ ప్రపంచ కప్ ను కైవసం చేసుకుందని భారతీయ ఆడబిడ్డలు ఉమెన్స్ బ్లైండ్ టీ్వ ట్వంటీ ప్రపంచ కప్ గెలుచుకుని చరిత్రను లిఖించారని పారా అథ్లెట్స్ ప్రపంచ ఛాంపియన్ లో ఎన్నో పథకాలను గెలుపొందారని అన్నారు.నూతన సంకల్పం,లక్ష్యాలతో 2026 లోకి వెళ్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు రైతుల పక్షపాతి కేవలం భాజపా మాత్రమేనని,గ్రామాల అభివృద్ధి,రాష్ట్ర అభివృద్ధి దేశాభివృద్ధి కేవలం భాజపా తోనే సాధ్యమని పేర్కొన్నారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ యుగ పురుషుడని,రైతులు, విద్యార్థులు,దేశ ప్రజల కోసం దేశ



అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసే మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని.మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా భారత ప్రతి పౌరుడికి మన దేశాన్ని అభివృద్ధి చేసిన గొప్పతనాన్ని,దేశాభివృద్ధిని,ఔన్నత్యాన్ని చెప్పడం ద్వారా సగటు భారతీయుడు కలలను నెరవేర్చారని కొనిఆడారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మి నర్సయ్య,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,కోపరేటివ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ మోతె గంగారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,బిజెపి సీనియర్ బద్రి సత్యం,ఎడమల వినోద్ రెడ్డి,బండ అంజయ్య,పెంట నరసయ్య,తెడ్డు గంగాధర్, వడ్డాటి సునీల్,కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,ఆరే శివ,సర్పంచులు ధర్మపురి స్వప్న-జెలందర్, గుంటుక మనోహర్, మల్యాల రమేష్,చింధం సుధాకర్,ప్రసాద్,జలపతి రెడ్డి,ఎస్ఎర్రెడ్డి, ప్రమోద్, వీరేందర్, మహేష్,సాయి రైతులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని

# ఆవిష్కరించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


**మహేశ్వరం, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో మహనీయులు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్, ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరిని శాలువలతో సకతరించి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన ప్రారంభానికి ముందు మహనీయులైన బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం గొప్ప విషయమని, ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే దేశానికి, సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే , ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, వాటిపై ప్రశ్నిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,పై విమర్శలు చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా భారీ నుంచి అతి భారీ మెజార్టీతో విజయం అందించి ప్రభుత్వ



అహంభావాన్ని ప్రజలే దెబ్బతీస్తారని సబితా ఇంద్రారెడ్డి, ధీమా వ్యక్తం చేశారు.సిరిగిరిపురం గ్రామస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు. అభివృద్ధి విషయంలో నిధులు ఎక్కడి నుంచైనా తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు.ఎన్నికలు ఎప్పుడైనా కేసీఆర్, అధ్యక్షతన, తన నాయకత్వాన్ని బలపరచి పార్టీ అభ్యర్థులను



గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాణి మహేష్, వార్డు సభ్యులు, మహేశ్వరం మండల అధ్యక్షులు రాజు నాయక్, చంద్రయ్య, అంబయ్య యాదవ్, మహేశ్వరం సర్పంచ్ నవీన్, ఆనందం, సమీర్, భారీగా హాజరైన సిరిగిరి పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పులిమొక్త గ్రామాన్ని

# అభివృద్ధి చేస్తా..

**- సర్పంచి జగదీష్ కుమార్**

**గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ జగదీష్ కుమార్**

**సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు**

**మహేశ్వరం, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం పులి మక్త గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని పులి మక్త గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను సర్పంచ్ గా గెలిచిన వెంబడే కొందరి దాతల సహాయంతో వీధిలైట్లు ఏర్పాటు చేశాను అలాగే పులి మక్త గ్రామం నుండి ఆడపడుచులు కానీ వృద్ధులు కానీ వేరే గ్రామాలకు వెళ్లాలంటే. అలాగే స్కూల్ విద్యార్థులు వేరే స్కూల్ కు గాని కాలేజీకి వెళ్లాలన్నా బస్సు సౌకర్యం లేదు అలాగే రోడ్డు బాగాలేదు ఈ సమస్య వెంబడే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా గ్రామానికి బస్సు సౌకర్యం రోడ్డు వేయిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు నా పైన నమ్మకం విశ్వాసంతో ఓటు వేసి గెలిపించినందుకు గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని. గ్రామంలో



డ్రైనేజ్, వాటర్, విద్యుత్, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు అనేక సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ ఒక్కొక్క సమస్యలను తీరుస్తూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం పులిమక్త గ్రామ పంచాయితీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి ఎల్ల వేళలా గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని ఆ సమస్యలను పరిష్కారం చేస్తానని గ్రామ సర్పంచ్ జగదీష్ కుమార్ అన్నారు.

## గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా : సర్పంచ్ రాజు నాయక్

**ఉప్పుగడ్డ తాండ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా**

**ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం**

**నూతన గ్రామపంచాయతీ భవనం కోసం ఏర్పాటు కు కృషి చేస్తా**

**ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్**

**మహేశ్వరం వార్త వేదికసూర్య:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే లక్ష్యం అని ఉప్పుగడ్డ తాండ గ్రామ సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు. గ్రామ ప్రజా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ గ్రామంలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురు చూస్తున్న సొంత ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని మా గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు ఇవ్వడం జరిగిందని లేని వారు కూడా గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ




ఇండ్లు అందించడం లక్ష్యం అన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇలా అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని మా గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని అలాగే గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు సిసి రోడ్లు, డ్రైనేజ్,వాటర్, గ్రంథాలయం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని రాజు నాయక్ అన్నారు.

## బ్యాట్,బాల్‌లతో

# మత్తుకు చెక్

**- కోరుట్లలో యువతకు దిశ చూపిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ**

**కోరుట్ల, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల మాయలో పడిపోతున్న వేళ ఆట ఆయుధం, క్రీడే పరిష్కారం అనే నినాదంతో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ యువతకు కొత్త దారిని చూపింది. కాలేజ్ గ్రౌండ్ వేదికగా రోజుల తరబడి సాగిన ఈ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసి, క్రీడల ద్వారా సామాజిక బాధ్యతను గుర్తు చేసిన ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మోమిన్‌పుర జట్టు, షాహిద్ 11 జట్టు తలపడ్డాయి. ప్రతి బంతికి ఉత్కంఠ ప్రతి పరుగుకు ఉర్రూతలూగిన ప్రేక్షకులు చివరి వరకు శ్వాస ఆపుకుని చూసిన మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతీరుతో షాహిద్ 11 జట్టు విజేతగా నిలిచింది. ఓటమి ఎదురైనా మోమిన్‌పుర జట్టు పోరాట స్ఫూర్తి అందరి మనసులను గెలుచుకుంది. విజేతగా నిలిచిన షాహిద్ 11 జట్టుకు రూ.80,000 నగదు బహుమతి,రన్నర్అప్‌గా నిలిచిన మోమిన్‌పుర జట్టుకు రూ.40,000 నగదు బహుమతి అందజేశారు.అలాగే ఉత్తమ బ్యాట్స్‌మన్, బౌలర్,




ఆల్‌రౌండర్‌లకు ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులు హాజరైన కోరుట్ల ఎస్సై చిరంజీవి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు జరగడం గర్వకారణం. యువత గంజాయి, సిగరెట్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలి.ఈ టోర్నమెంట్ యువత జీవితాలకు దిశ చూపించే ఒక గొప్ప ప్రయత్నం అని అన్నారు. అజార్ భాయ్ ఆలోచన,ఒక ఉద్యమం ఈ టోర్నమెంట్ కేవలం ఆటలకే పరిమితం కాలేదు యువత భవిష్యత్తుపై బాధ్యతతో ముందుకు వచ్చిన అజార్ భాయ్ ఆలోచన ఇది చెడు అలవాట్ల బారిన పడుతున్న యువతను క్రీడల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో ఈ ఛాంపియన్ ట్రోఫీని నిర్వహించి, సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించారు. ముఖ్య అతిథులు, క్రీడాభిమానులు, పెద్దలు అజార్ భాయ్ పాటు టోర్నమెంట్ నిర్వాహక బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించారు.క్రీడలతోనే ఆరోగ్యకరమైన సమాజం ఈ టోర్నమెంట్




ద్వారా కోరుట్ల యువతకు,ఆటలే లక్ష్యంగా,ఆరోగ్యమేసంపదగా, క్రమశిక్షణే జీవితంగామార్చే సందేశం అందింది.అలాగే ఈ సందర్భంగా ఐకాన్ టూర్స్ అండ్ ట్రావెల్ నిర్వాహడు అక్బరోద్దీన్ మాట్లాడుతు ఇది ఆరంభం మాత్రమే.కోరుట్ల యువతను చెడు మార్గాల నుంచి దూరం చేయడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం అని స్పష్టం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన కాలేజ్ గ్రౌండ్ వద్ద రోజూ వేలాది మంది క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ప్రోత్సహించారు. అజార్ భాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోరుట్ల చరిత్రలో ఒక సామాజిక ఉద్యమంలా నిలిచిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కోరుట్ల ట్రస్మా అధ్యక్షులు ఏం.ఏ బారి, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ముక్రం బైగ్, మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుజాయిత్ అలీ, ఖలీల్ పాషా లు నిర్వాహకులు ఆర్షద్,రిజ్వాన్, సోనా,హస్సన్, సిరికొండ మస్జీద్ ఉపాధ్యక్షులు ముజీబ్, అత్తర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు




# నందుపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

## గ్రామంలో యువతకు ఉపాధి కల్పించడానికి కృషి చేస్తా : సర్పంచ్ నరసింహ

**మహేశ్వరం, వార్త వేదికసూర్య:** మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. ఈ సందర్భంగా నందు పల్లి నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తాం గ్రామంలో యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో డ్రైనేజ్, సిసి రోడ్లు, లైట్లు, వాటర్, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే నేను మా ఉపసర్పంచ్. వార్డ్ మెంబర్ అందరం కలిసి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ప్రజలు ఏ సమస్యతో నా వద్దకు వచ్చిన వెంటనే పరిష్కారం చేసి చూపిస్తానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సహకారాన్ని అందిస్తానని అన్నారు. గ్రామంలో నిరుపేదలు పెళ్లికి పెళ్లికొడుకు అయితే పుస్తెమెట్టలు. ఆడపిల్ల అయితే ఆర్థిక సాయం. స్మశాన వాటిక.

గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్. నందు పల్లి నుండి నాగారం రోడ్డు వేయిస్తానని. ఎవరైనా గ్రామంలో చనిపోతే మా గ్రామ పంచాయతీ నుండి సాయం చేస్తాం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. సమస్యలపై ప్రత్యేక అధికారులతో చర్చిస్తామని గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటామని అన్నారు.



గ్రామంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడమై నా లక్ష్యం అని సర్పంచ్ దేశపాగ నరసింహ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ . ఎజాస్ . వార్డ్ మెంబర్స్ . సంతోష్. యాదమ్మ. మహేందర్. స్రవంతి. తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**సికింద్రాబాద్, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య)**

ఆదివారం సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడ గణపతి కాంప్లెక్స్ నందు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జూబ్లిహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ తో కలిసి రోడ్లను పరిశుభ్రం చేశారు. అనంతరం ఎస్బిహెచ్ కాలనీ ఉషా ఎంక్లావ్ పలు ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ... అభివృద్ధి పనులు అంటానే కాంగ్రెస్ తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు





# సికింద్రాబాద్‌లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆడమ్ సంతోష్ కుమార్ పర్యటన

**సికింద్రాబాద్ డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం నియోజకవర్గ పరిధిలోని బౌద్ధనగర్ డివిజన్ కౌసర్ మజీద్ పలు ప్రాంతాల్లో సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆడమ్ సంతోష్ కుమార్ పర్యటించారు . అనంతరం సిసి రోడ్ మరియు ప్యాచ్ వర్క్ పనులు పై అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... స్థానికు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు అదే విధంగా పనుల్లో నాణ్యతమైన విష యంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు డాక్టర్ స్వరూప రాణి, చక్రి, అమర్నాథ్, అనిల్, వహీద్, శిల్పా, రాజేందర్, శ్రీకాంత్, కల్పనా, లక్ష్మీ, బేగం తదితరులున్నారు.



# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిను దర్శించుకున్న కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్



**సికింద్రాబాద్ డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ను బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ దంపతులు కుటుంబ సభ్యులతో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్ డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** ఆదివారం పార్సిగుట్ట మధుర నగర్ జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లోని గ్రేటర్ హైదరాబాద్ విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్



ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీతా ఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పాల్గొని నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

## -గ్రామ సర్పంచ్ కడారి శ్రీశైలం

**నాంపల్లి డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బాతుక అంజయ్య అకాల మరణం చెందడం బాధాకరం గ్రామ సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది వారితోపాటు ఉపసర్పంచ్ మేకల దేవేందర్ మాజీ ఉప సర్పంచ్ పచ్చిపాల ఆంజనేయులు బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులకరం వెంకటయ్య మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అవాకులు చేవాకులు పేలితే సహించం

## - పిసిసి రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ యుగంధర్

**మోత్కూరు : డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** గత బి. ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా పదేళ్లు పరిపాలించిన నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీమంత్రి కేటీఆర్ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చేవాకులు పేలితే సహించేది లేదని పీసీసీ రాష్ట్ర నాయకులు, అడ్వకేట్ (పత్రేపాటి) యుగంధర్ హెచ్చరించారు. ఆదివారం నాడు మోత్కూరు విశ్రాంతి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి 8 లక్షల రూపాయలు అప్పుల భారం మోపినప్పటికీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పులకు వడ్డీలను చెల్లిస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికై ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో కొత్తగా గురుకుల, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందని, పేదలకు రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను ప్రతి నియోజక వర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రతినిత్యం పేదల సంక్షేమ కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి పై తండ్రి కొడుకులు ( కేసీఆర్ ,కేటీఆర్ ) అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, నేడు ముఖ్యమంత్రి అదే రీతిలో సమాధానం చెబితే ముఖ్యమంత్రి హోదాలో ఇలా మాట్లాడవచ్చా.. అంటున్నారని..... ఆ విద్యను గత పదేళ్ల పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు (బి.ఆర్.ఎస్ నేతలే) బూతు పురాణం నేర్పించిందని, ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లలో అధికారం ఉందని



అహంకారంతో మాట్లాడితే 2023లో తెలంగాణ ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేశారన్నారు. తెలంగాణ నాటి ఉద్యమ సమయంలో బి.ఆర్.ఎస్ ఉద్యమ సమయంలో పార్టీ నిర్మాణం కోసం కెసిఆర్ అంచలంచేలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తే ఆయన తనయుడు కేటీఆర్ తన అహంకారంతో మాట్లాడిన మాటలకు అదే రీతిలో టిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఇది తెలంగాణ ప్రజలకు శుభపరిణామమేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేశామని అంటున్న కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల సంగారెడ్డిలో మాట్లాడుతూ కామారెడ్డి కే కాళేశ్వరం నీళ్లు రాలేదని చెప్పారని, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు కట్టలేదని కవిత పేర్కొన్నారని దీనిపై సమాధానం తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల నుంచి అసెంబ్లీకి రాకుండా కుంటి సాకులు చెప్పి జీతాలు కెసిఆర్ తీసుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ పిట్ట కథల్లాగానే తనయుడు కేటీఆర్ పిట్టకథలు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు. ఆరు నెలలకు ఒకసారి కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై ఏదో ఆరోపణలు (హడావుడి ) చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదన్నారు. పదేళ్లలో తమ పరిపాలన బాగుంటే దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ప్రశ్నించవచ్చు అని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రిపై ప్రభుత్వ పెద్దలపై విమర్శలు చేస్తే సహించలేదన్నారు. గత 10 ఏళ్లుగా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తన హాయంలో అభివృద్ధి కాకుండా ప్రశ్నించే వారిపై కేసులు, అధికారులపై వేధింపులు దాడులు చేయించిన చరిత్ర ఆయనకే ఉందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గం అభివృద్ధి కోసం గత రెండేళ్లుగా ప్రతినిత్యం మధ్యలో ఉంటూ స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల హాయంలో తుంగతుర్తి నియోజకవర్గంపై , కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన సామేల్ పనితీరుపై ఎక్కడైనా చర్చిద్దామని దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ ఎన్.ఎస్.యు. ఐ. మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్. ఫౌండేషన్ తరపున సేవాలాల్ మందిర నిర్మాణానికి సహకారం

**మైలర్‌దేవ్ పల్లి డిసెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని లంబాడి తండాలో నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మందిరానికి గ్రానైట్‌తో పాటు స్లాబ్ నిర్మాణానికి అవసరమైన స్టీల్‌ను అందించేందుకు కిస్మత్పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ ముందుకు వచ్చారు. ఆదివారం సేవాలాల్ మందిర నిర్వాహకులు శేఖర్ ముదిరాజ్‌ను ఆయన నివాసంలో కలిసి మందిర నిర్మాణ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా, ఎస్.ఎస్. ఫౌండేషన్ తరపున మందిర స్లాబ్‌కు అవసరమైన స్టీల్‌తో పాటు గ్రానైట్‌ను అందించేందుకు ఆయన అంగీకరించారు. అదే రోజు నీరుడు శేఖర్ ముదిరాజ్ కుమారుడు నీరుడు దీపక్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా, ఆయన చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. లంబాడి తండాకు చెందిన ప్రజలంతా ఏకమై దేవాలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు శేఖర్ ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

## జ్ఞాపకాలను నెమరువేసుకున్న 2000-2001 బ్యాచ్

**మైలర్ దేవ్ పల్లి డిసెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** మైలార్‌దేవ్‌పల్లిలోని 2000-2001 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానికంగా ఘనంగా నిర్వహించబడింది. దాదాపు 24 ఏళ్ల తర్వాత తోటి స్నేహితులందరూ ఒకే వేదికపైకి చేరుకోవడంతో ఆ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాటి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విచ్చేశారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో తమ గురువులకు పాదాభివందనం చేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో స్థిరపడటానికి మార్గదర్శనం చేసిన గురువుల పట్ల విద్యార్థులు కృతజ్ఞతలు చాటుకున్నారు. చిన్ననాటి స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల రోజుల్లో చేసిన అల్లరి పనులు, తరగతి గదిలో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పాత రోజుల్లోకి వెళ్లారు.




ప్రస్తుతం ఎవరెవరు ఏయే వృత్తుల్లో, ఏయే హోదాల్లో ఉన్నారో ఒకరికొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కలయిక తమకు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇచ్చిందని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2000-2001 బ్యాచ్‌కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం మరియు నిర్వాహకులు పాల్గొన్నారు. విందు భోజనం అనంతరం, అందరూ గ్రూపు ఫోటోలు దిగి, ఈ స్నేహ బంధాన్ని ఇలాగే కొనసాగించాలని నిర్ణయించుకున్నారు.

# శ్రీ వేంకటేశ్వరాలయంలో ఘనంగా అన్నకూటోత్సవం

**కోరుట్ల డిసెంబర్ 28:( వార్తా వేదిక సూర్య):** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ఆదివారం రోజు అర్చకులు బీర్నంది నరసింహాచారి వైదిక నిర్వహణలో అన్నకూటోత్సవం




(తిరుప్పాడ సేవ) కార్యక్రమాన్ని నిర్వహించామని ఆలయ అధ్యక్షులు యతి రాజం నరసయ్య పేర్కొన్నారు. ధనుర్మాసం లోనే అత్యంత ప్రాముఖ్యత గాంచిన ఈ అన్న కూటోత్సత్సవం కార్యక్రమానికి బి ఆర్ ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, సరోజ దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి



ప్రసాదాన్ని తీసుకునేందుకు బారులు తీరారు. ప్రసాద కైంకర్య దాతలుగా పట్టణానికి చెందిన కొమ్ముల జీవన్ రెడ్డి, నవ్య దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి ప్రసాదాన్ని నైవేద్యంగా అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, విజయ్ కుమార్, పద్మ, ఈవో విక్రం, పుప్పాల ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నరసయ్య, ఆండాళ్ గోష్టి బృందం పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

## సి.పి.ఎం డిమాండ్



**మోత్కూరు: డిసెంబర్ 28 (వార్త వేదిక సూర్య):** ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘాలకు, జిల్లా కేంద్ర సహకార సంస్థలకు పాలక మండళ్లను రాష్ట్ర ప్రభుత్వమే నామినేట్ చేయాలనే ఆలోచన విరమించుకొని, సహకార పరపతి సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో పాలక వర్గాన్ని ఎన్నిక జరపాలని, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ సహకార వ్యవస్థలో సంఘాలలో ఉన్న సభ్యులతో కాకుండా సొంత రాజకీయ కార్యకర్తలను ప్రభుత్వం నామినేట్ చేసే విధానం సహకార వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో 2 లక్షల రుణమాఫీ, రైతుపెట్టుబడి సాయం చాలామంది రైతులకు అందక లేదని, యూరియా సరఫరాలో ప్రభుత్వం పట్ల రైతులు వ్యతిరేక బావంతో ఉన్న పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన సహకార సంఘాలలో పాలకవర్గాలను నామినేట్ చేయాలనే ఆలోచన చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాల పాత్ర ఘననీయంగా ఉందని తెలిపారు., ఇలాంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో నామినేట్ చేసే ఆలోచన"ను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రభీ వరినాట్లు ప్రారంభమైనందున రైతులకు అవసరమైన యూరియాను కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు.

# స్నేహితుని కుటుంబనికి ఆర్థిక సహాయం

**గట్టుప్పల.డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** ఘట్టుప్పల గ్రామానికి చెందిన సింగం రవి ఇటీవల మరణించడంతో వారి కుటుంబన్నీ పరామర్శించి చిన్నానటి స్నేహితులు 120000 లక్ష ఇరవైవేల



రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు, స్నేహితులు పెదగాని ప్రసాద్ గౌడ్ గాజుల అనిల్ , జిల్లా అమరేందర్,పున్న కిషోర్, పున్న శివ చేరుపెల్లి రాజు బోడిగే శేఖర్, వేణు శ్రవణ్, శ్రీశైలం పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** మండలంలో నూతనంగా గెలిచిన బి.ఆర్.ఎస్ సర్పంచులు ఉప సర్పంచులకు మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో శాలువా పూలమాలలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సామ రవీందర్ రెడ్డి, కర్నాటి వరలక్ష్మి పాండు, ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్, మండల రేనమ్మ శంకరయ్య, రా గీరు నర్మదా సత్యనారాయణ, చిలువేరు లక్ష్మయ్య, ఉప సర్పంచులు ఆర్ల లింగస్వామి యాదవ్, గంగాదేవి గురువయ్య యాదవ్, రమావత్ రాజు నాయక్, కొమరి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాటల తూటాలు చేవాకులు పేలితే సహించం

### యాదాద్రి జిల్లా సుద్దాల గ్రామ యూత్ నాయకులు యమగాని బాలు గౌడ్



**గుండాల వార్తవేదిక సూర్య డిసెంబర్ 28:** గత బి. ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా పదేళ్లు పరిపాలించిన నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీమంత్రి కేటీఆర్ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకులు చేవాకులు పేలితే సహించేది లేదని యాదాద్రి జిల్లా సుద్దాల గ్రామ యూత్ నాయకులు యమగాని బాలు గౌడ్ అన్నారు. బాలు గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి 8 లక్షల రూపాయలు అప్పుల భారం మోపినప్పటికీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పులకు వడ్డీలను చెల్లిస్తూ పేద విద్యార్థుల సంక్షేమానికై ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో కొత్తగా గురుకుల, మోడల్ పాఠ శాలలను ఏర్పాటు చేసిందని, పేదలకు రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను ప్రతి నియోజక వర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రతినిత్యం పేదల సంక్షేమ కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి పై తండ్రి కొడుకులు ( కేసీఆర్ ,కేటీఆర్ ) అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, నేడు ముఖ్యమంత్రి అదే రీతిలో సమాధానం చెబితే ముఖ్యమంత్రి హొదాలో ఇలా మాట్లాడవచ్చా.. అంటున్నారని..... ఆ విద్యను గత పదేళ్ల పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు (బి.ఆర్.ఎస్ నేతలే) బూతు పురాణం నేర్పించిందని, ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గత పదేళ్లలో అధికారం ఉందని అహంకారంతో మాట్లాడితే 2023లో తెలంగాణ ప్రజలు ఆ పార్టీని భూస్థాపితం చేశారన్నారు. తెలంగాణ నాటి ఉద్యమ సమయంలో బి.ఆర్.ఎస్ ఉద్యమ సమయంలో పార్టీ నిర్మాణం కోసం కెసిఆర్ అంచలం చేలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తే ఆయన తనయుడు కేటీఆర్ తన అహంకారంతో మాట్లాడిన మాటలకు అదే రీతిలో టిఆర్ఎస్ కుప్పకూలిపోతుందని, ఇది తెలంగాణ ప్రజలకు శుభపరిణామమేనని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను సస్యశ్యామలం చేశామని అంటున్న కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల సంగారెడ్డిలో మాట్లాడుతూ కామారెడ్డి కే కాలేశ్వరం నీళ్లు రాలేదని చెప్పారని, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు కట్టలేదని కవిత పేర్కొన్నారని దీనిపై సమాధానం తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల నుంచి అసెంబ్లీకి రాకుండా కుంటి సాకులు చెప్పి జీతాలు కెసిఆర్ తీసుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ పిట్ట కథల్లాగానే తనయుడు కేటీఆర్ పిట్టకథలు చెబుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. ఆరు నెలలకు ఒకసారి కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టి ప్రభుత్వంపై ఏదో ఆరోపణలు (హడావుడి ) చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదన్నారు. పదేళ్లలో తమ పరిపాలన బాగుంటే దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ప్రశ్నించవచ్చు అని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రిపై ప్రభుత్వ పెద్దలపై విమర్శలు చేస్తే సహించలేదన్నారు. గత 10 ఏళ్లుగా నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తన హాయంలో అభివృద్ధి కాకుండా ప్రశ్నించే వారిపై కేసులు, అధికారులపై వేధింపులు దాడులు చేయించిన చరిత్ర ఆయనకే ఉందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గం అభివృద్ధి కోసం గత రెండేళ్లుగా ప్రతినిత్యం మధ్యలో ఉంటూ స్థానిక శాసనసభ్యులు బిర్ల ఐలన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లపై తప్పుడు ఆరోపణలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల హాయంలో తుంగతుర్తి నియోజకవర్గంపై, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన సామేల్ పనితీరుపై ఎక్కడైనా చర్చిద్దామని దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి




**నాంపల్లి డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):** నలగొండ జిల్లా నాంపల్లి మండలంలో దేశంలో బడుగు బలహీన వర్గాల, నిరుపేదలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తానందు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని సంఘటితం చేసి దశాబ్దాల కాలంగా బ్రిటిష్ వారి పాలన నుండి భారత దేశ ప్రజలకు విముక్తి కలిగించదానికి స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం కాలం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఎన్నో కీలక సంస్కరణలకు కాంగ్రెస్ పార్టీ మైలురాయిగా నిలిచి, బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు అండగా నిలబడిందని ఆయన అన్నారు. నిరుపేదలకు రోజువారి పనిని కల్పిస్తూ వారి జీవన విధానంలో ఉపాధి అవకాశాలను కల్పించడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని, నిరుపేదలకు అవసరమైన ఉపాధి హామీ పథకాన్ని పక్కదారి పట్టించడానికి, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి కీలక భూమిక పోషించిన, మహాత్మా గాంధీ గారి పేరును జాతీయ ఉపాధి హామీ పథకం నుండి తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నాంపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో కొనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పైన ఉందనీ, ప్రతి ఒక్కరం నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు అందర సంక్షేమ పథకాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాంపల్లి మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతిరెడ్డి, పెద్దిరెడ్డి రాజు (సంజీవరెడ్డి), పీఏసీఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతాల కొండల్, వివిధ గ్రామాల సర్పంచులు ఎరెడ్ల నారాయణ రెడ్డి, మల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కలకొండ దుర్గయ్య, నేనావత్ చందు, రాజేందర్, ముమ్మడి కృష్ణారెడ్డి, వెంకన్న, పర్వతాలు, ఏసు, గోవర్ధన్, బొమ్మ సంతోషశేఖర్, జంపాల లక్ష్మీ సైదులు, మాజీ సర్పంచులు అంగిరేకుల పాండు, దామెర యాదగిరి, పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి విష్ణుమూర్తి, బుషిపాక సంజీవ, ఈద శేఖర్, మాల్ మార్కెట్ కమిటీ మెంబర్ పూల యాదగిరి, కోరే కిషన్, గాదెపాక నాగరాజు, మహిళా నాయకులు బిరుదోజు యాదమ్మ, ఎస్కే అశ్రాభిచాంద్, వల్లీ, కాంగుపార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్, డిసిసిబిలకు నామినేట్ వద్దు.. ఎన్నికలే ముద్దు

### రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి

### సయ్యద్ హాశం మాజీ డి సి సి బి వైస్ చైర్మన్




**నల్లగొండ , డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పి ఎ సి ఎస్)మరియు జిల్లా కేంద్ర సహకార సంస్థలకు (డి సి సి బి)పాలక మండలి నామినేట్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సభ్యులు కు ఎన్నికల నిర్వహించడం ద్వారా పాలకవర్గం ఎన్నిక చేయాలి అని, రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ సయ్యద్ హాశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు ప్రతినిధులు కాకుండా రాజకీయ కార్యకర్తలను నామినేట్ చేసి సహకార వ్యవస్థను నాశనం చేసే విధానం వద్దు అని అన్నారు, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయకపోవడం, యూరియా సరఫరా లో ప్రభుత్వం పట్ల రైతులు వ్యతిరేక భావం తో ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి దారిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను నామినేట్ సభ్యులు ద్వారా కబంధ హస్తాల్లో కి తీసుకు రావాలి ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. రైతుల షేర్ క్యాపిటల్ తో పాటు ప్రభుత్వ సహకారంతో దశాబ్దాల నుంచి రైతులకు రుణాలు, విత్తనాలు,ఎరువులు అందించడం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థల పాత్ర గణనీయంగా ఉంది అని అలాంటి వ్యవస్థ లో నామినేట్ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో రైతులకు అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తొలిగించాలని, అధిక వర్షాలతో ప్రకృతి మూలం గా రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కట్టింగ్ లేకుండా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలి

### కనుమరుగవుతున్న చరిత్ర కలిగిన రావిరాల గ్రామం పేరు

### అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఉద్యమించాలి

### రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమానికి సిద్ధమవుతున్న వైనం

### రావిరాల గ్రామాన్ని డివిజన్‌గా ప్రకటించేంత వరకు పోరాటం ఆగదు

### రావిరాలకు మరో సారి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం

**మహేశ్వరం వార్తావేదిక సూర్య**

రావిరాల గ్రామాన్ని ప్రత్యేక డివిజన్ గా ప్రకటించాలని రావిరాల గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు ఉద్యమానికి సిద్ధమవుతున్నారు. ఆదివారం నాడు రావిరాల గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు, పెద్దలు ఈరోజు సమావేశాన్ని నిర్వహించారు.

సుమారుగా 10,000 ల ఎకరాల రెవెన్యూ గలిగిన మన అతి పెద్ద రావిరాల గ్రామం మన గ్రామానికి తూర్పున ఉన్న కొన్ని గ్రామాలకు సాగునీటిని అందిస్తున్న అతి పెద్ద చెరువు గలిగిన మన రావిరాల గ్రామం ప్రతి మంగళవారం కొన్ని వేల మంది భక్తులకు కొంగు బంగారం అయినటువంటి సూర్యగిరి సూరన్ గుట్ట రేణుక ఎల్లమ్మ తల్లి గలిగినటువంటి రావిరాల గ్రామం ప్రతి పవిత్ర అమావాస్యకి కొన్ని వేల మంది భక్తులతో కిటకిటలాడుతున్న లక్ష్మీనరసింహ స్వామి కొలువుదీరిన మన రావిరాల గ్రామం 365 రోజులు నిత్య హోమములతో పూజలు అందుకుంటున్న మన రాష్ట్రంలోనే లేనటువంటి గాయత్రీ మాత ఆశ్రమం కలిగిన మన రావిరాల గ్రామం ప్రతి ఏటా సుమారుగా రెండు వందల మంది అయ్యప్ప స్వాములతో 41 రోజులు మండల దీక్ష నిర్వహిస్తూ ఏకకాలంలో దీక్ష దారణ, దీక్ష విరమణ జరుపుతూ ఐక్యమత్యాన్ని చాటుకుంటున్న రావిరాల గ్రామం

ప్రతి సంక్రాంతికి మన ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ సుమారుగా 2000 ల మందితో ఒకేరోజు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల కబడ్డీ క్రీడా సమ్మేళనాన్ని నిర్వహించుకొని మన గ్రామ గొప్పతనాన్ని చాటుకుంటున్నటువంటి మన రావిరాల గ్రామం

రావిరాల గ్రామంలో 5 వార్డులు కలిగి 10,000,ల ఓటు బ్యాంకు ఉన్నటువంటి అతి విశాలమైన మన రావిరాల గ్రామం అలనాడు మన గ్రామంలో నెలకొల్పబడిన సిఫాం కు కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మామిడిపల్లి పేరు పెట్టడం జరిగింది అది కూడా మన గ్రామానికి చెందిన ఒక పెద్ద అవమానం పహాడీశరీఫ్ పోలీస్టేషన్ రెవెన్యూ లో ఉన్నప్పటికి మన రావిరాల పేరు పెట్టకపోవడం విడ్డూరం కాదా అలనాడు మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఆర్ సి ఐ కి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా ఇమారత్ అని పేరు పెట్టి మన రావిరాలకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో మన రావిరాల రెవెన్యూలో ఏర్పడినటువంటి ఫ్యాబ్సిటీకి కూడా మన రావిరాల పేరు పెట్టకుండా మనకు అన్యాయం జరిగింది. మన ప్రాంతంలో ఏర్పడినటువంటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం మన రెవెన్యూలో లేనప్పటికీ దారి మాత్రం మన రెవెన్యూ లో ఉన్నందున మన గ్రామం పేరు పెట్టలేదు చివరకు మన మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్లో కలుపుతున్నప్పుడు కూడా రావిరాల పేరు మీద ఒక వార్డు పెట్టకపోవడం చాలా సిగ్గుచేటు ఇంత కూడా రెవెన్యూ లేనటువంటి తుక్కుగూడ పేరు పెట్టడం ఇమాంగూడ పేరు పెట్టడం మన రావిరాల రాజకీయ నాయకులకు ఇది ఒక చెంపపెట్టు రావిరాల గ్రామంలో ఉన్నటువంటి 5 వార్డులను 1,2,3 వార్డులను తుక్కుగూడ లో 4,5 వార్డులను ఇమామ్ కూడా కలిపారు. అంటే గ్రామాన్ని రెండు ముక్కలుగా చేసి ఒక ముక్క ను తుక్కుగూడలో ఒక ముక్కను ఇమామ్ గూడ కలిపారు. అంటే రావిరాల పేరు గొప్పతనం మన నాయకుల గొప్పతనం ఏంటి అనేది అర్థమవుతుంది.

పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు యువకులు అందరూ ఐకమత్యంగా అందరూ కలిసి

రావిరాల గ్రామాన్ని డివిజన్ గా ప్రకటించే వరకు పోరాటానికి సిద్ధమవుతున్నారు.






## కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే
# పేదలకు న్యాయం...

**మోత్కూరు: డిసెంబర్ 25 ( వార్త వేదిక సూర్య) :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి అన్నారు. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ 141వ, ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మోత్కూరు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆవిర్భావం దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ , మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ్మా యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్,బద్దం నాగార్జున్ రెడ్డి,జంగ నాగయ్య,, కోమటి జనార్ధన్, సోషల్ మీడియా పట్టణ, మండల కన్వీనర్లు పాలోజు శేఖరా చారి,బందెల రవి,సినీయర్ కాంగ్రెస్ నాయకులు పురుగుల యాదగిరి, అశోక్ రెడ్డి, కొణతం శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ప్రజా ప్రతినిధులకు సన్మానం

**మోత్కూరు: డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య)**

మండలంలోని పనకబండ గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి పక్షాన వార్డు సభ్యులుగా గెలుపొంది ఉప సర్పంచ్ ఎన్నికైన రాధారపు మల్లేశం, వార్డు సభ్యులు పైళ్ళ మహాలక్ష్మి సతీష్ లను ఆదివారం నాడు ఆ



పార్టీ మండల నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్ ,మండల నాయకులు నోముల వెంకన్న పొడిచేడు, అనాజిపురం గ్రామశాఖ అధ్యక్షులు లెల్లంల బాల నర్సయ్య, కమ్మగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**మోత్కూరు, డిసెంబర్ 28 (వార్త వేదిక సూర్య):**

నేటి నుంచి జరగనున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలల్లో తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామా రోజు వీరాచారి అన్నారు. ఆదివారం నాడు ఆయన విలేకరులకు మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడి రెండేళ్లు దాటిన తెలంగాణ ఉద్యమకారులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులపై శాసనసభ్యులు చర్చించాలన్నారు.

# అంతర్జాతీయ యోగా పోటీల్లో సత్తా చాటిన గౌస్ కొండ చిన్నారులు

**భూధాన్ పోచంపల్లి,డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య )**

ఢిల్లీలో యు వై ఎస్ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాల్గవ అంతర్జాతీయ యోగా పోటీల్లో బాలికల విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం గౌస్ కొండ గ్రామానికి చెందిన చిన్నారులు మంచి ప్రతిభ కనబరిచి






మొదటి స్థానం సాధించారు. గౌస్ కొండ గ్రామ ఉపసర్పంచ్ వాకిటి బాల్ రెడ్డి – గీతా దంపతుల కూతురు వాకిటి ఆరాధ్య రెడ్డి, బాలుర విభాగంలో జంగారెడ్డి లక్ష్మీ దంపతుల కుమారుడు రిషి వర్ధన్ రెడ్డి లు యోగ పోటీలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని సత్తా చాటారు. దీన్ దయాల్ ఆడిటోరియం ఆవరణలో జరిగిన యోగ పోటీల్లో వాకిటి ఆరాధ్య రెడ్డి, వాకిటి రిషి వర్ధన్ రెడ్డిలు చేసిన యోగా ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. యోగాలో మొదటి స్థానం సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. వాకిటి ఆరాధ్య రెడ్డి, రిషి వర్ధన్ రెడ్డి లను యోగా గురువు నరేష్ తోపాటు గ్రామస్తులు విద్యార్థులు పలువురు అభినందించారు.

# గంగానదిలో పుణ్యస్నానం ఆచరించాలి

## కాశీ విశ్వేశ్వరుని దర్శనం చేసుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలి

**చౌటుప్పల్, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ తాడూరు పరమేష్-శిరీష మాజీ కౌన్సిలర్ దంపతులు చేశారు. కుమారుడు మృదుల్ విరాట్, కూతురు కృతిక తల్లిదండ్రులు తాడూరు రామచంద్రం-యాదమ్మ దంపతులు తాడూరు వెంకటేశం-అర్చన దంపతులు వారి కుమారులు రాహుల్, అనిరుద్ కుటుంబ సభ్యులు అన్న సంతర్పణ చేశారు.

ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుచు గంగానదిలో పుణ్య స్నానం ఆచరించి కాశీ విశ్వేశ్వరుని దర్శనం చేసుకొని మనవ జన్మను సార్థకం చేసుకోవాలి గంగా నదిలో మన ఇష్టమైన తినే పదార్థాన్ని వదిలిపెడితే మనం ఆరోగ్యంగా ఉంటాం మనకు అన్ని శుభాలు జరుగుతాయి శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అందుకే ప్రజలు మంచి మార్గంలో నడుచుకొని ప్రతి ఒక్కరు సుఖ



సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక బొబ్బిళ్ల మురళి గురుస్వామి తూర్పాటి శంకర్ గురుస్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి గురుస్వాములు అంతటి రాము,గౌడ్,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,కుంటల శశికాంత్, బాలగోని



మల్లేశం గౌడ్ బాలగొని రాము గౌడ్ బాలగోని లక్ష్మణ్ గౌడ్ పాశం కృష్ణ,పల్సం రాజేష్ గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి,పెంబర్ల గణేష్,జిట్ట శివకృష్ణ,మాదాని సంపత్ కుమార్,SRC తెజేశ్వర్, ఇమ్మడి ఈశ్వర్ సింగిరికొండ మనీష్ మంద విజయ్ రెడ్డి,కళ్లెం కృష్ణ,జోగేరందర్,ఎ ారెందర్ నాయక్,కళ్లెం తీరమలేష్ తదితరులు పాల్గొన్నారు.


### టిఎస్‌సివి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా వేణుగోపాల్‌ని నియమించిన

## టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి

**చౌటుప్పల్, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా కొంగ వేణుగోపాల్ ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నామని తెలియజేశారు,

కొంగ వేణుగోపాల్ మాట్లాడుతూ నాకు వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామికి హృదయ పూర్వక ధన్యవాదాలు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్ , మండల అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సముద్రం శ్రీను, సింగం కృష్ణ, కుంభం నరసింహ, శ్రీరామ్ పాల్గొన్నారు



# అక్రిడిటేషన్లు మా యూనియన్ పోరాట ఫలితమే: టీయూడబ్ల్యూజే

### పనిచేసే చివరి జర్నలిస్టుకూ సంక్షేమం అందేలా కృషి

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 28 ( వార్త వేదిక సూర్య):** గత రెండేళ్లుగా నిలిచిపోయిన నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ టీయూడబ్ల్యూజే చేపట్టిన పోరాటాల ఫలితమేనని యూనియన్ నేతలు స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ధర్నా నిర్వహించడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి సమావేశం ఏర్పాటు చేసి అక్రిడిటేషన్లకు సంబంధించి జీవో విడుదల చేయడం టీయూడబ్ల్యూజే విజయం అని పేర్కొన్నారు.

మండలానికి ఒక్క అక్రిడిటేషన్ కార్డు నిబంధన వల్ల రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా కార్యదర్శి సత్యనారాయణలు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంతో సంబంధం లేకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ భేటీలో ఐజేయూ జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ, రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర కోశాధికారి వెంకట్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా విడుదలైన జీవో 252లో మండలానికి ఒక్క అక్రిడిటేషన్ నిబంధన వల్ల గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాల్లో ప్రధాన పత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. శేరిలింగంపల్లి, ఎల్‌బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్,



ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో గతంతో పోలిస్తే అక్రిడిటేషన్ కార్డులు తగ్గే అవకాశం ఉందని వివరించారు. అర్బన్ మండలాల్లో ప్రధాన పత్రికలలో కనీసం నలుగురు నుంచి ఆరుగురు జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ఒక్క కార్డు విధానం వల్ల మిగిలిన వారికి నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ అంశంపై మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని యూనియన్ నేతలు తెలిపారు. నిజమైన జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని, తన దృష్టికి వచ్చిన అంశాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు .నల్గొండ జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపట్టడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ నరేష్ ,తదితరులు మాట్లాడారు.ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో,ఎం ఈ ఓ, ప్రజా ప్రతినిధులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూడేళ్ల తర్వాత సీఎం కేసీఆరే!

(మొదటి పేజీ తరువాయి)

చేరారు. వారికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కండువాలు కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు డప్పు చప్పుళ్ళు, బాణసంచాతో ఘన స్వాగతం పలికారు. స్థానికంగా బి ఆర్ ఎస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి పావురాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి తెలంగాణ ను దేశానికే ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. కానీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అవుతున్నా హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. హామీల అమలు గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా బజారు బాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు ఆ బాష ను అసహించుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి స్థానంలో కూర్చొని బూతులతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్ ల క్రింద నూతన దుస్తులు, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్, క్రిస్మస్ విందులు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవేమి చేయడం లేదని విమర్శించారు. మహిళలకు 2500 రూపాయలు, వికలాంగులకు 6 వేల రూపాయల పెన్షన్, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని నేటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇక్కడి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి గా పని చేసిన మర్రి చెన్నారెడ్డి హయాంలో కూడా అభివృద్ధి జరగలేదని చెప్పారు. కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ లైన్ ల ఏర్పాటు, త్రాగునీటి సమస్య పరిష్కారం వంటివి అనేకం చేయడం, జరిగిందని, కండ్ల ముందు కనిపిస్తున్నాయని వివరించారు.

ఎవరికి ఏ కష్టమొచ్చినా, అవసరమొచ్చినా శ్రీనన్న ఉన్నాడనే నమ్మకం, భరోసా ను నియోజకవర్గ ప్రజలకు కల్పించాన నని అన్నారు. ఎప్పటికి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ సభ్యులకు అండగా ఉంటానని ప్రకటించారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన మనోహర్ యాదవ్, అతని అనుచరులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు. మనోహర్ యాదవ్ తో పాటు అరుణ్, శ్రవణ్, రత్నాకర్, రాజేష్ తదితరులు పార్టీలో చేరారు.

## గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చిదిద్దండి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

అందరి భాగస్వామ్యంతో ఈ అయిదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వాటిని దశల వారీగా క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. దశల వారీగా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. హుందాగా శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ధీటుగా తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపైనే చర్చ!

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన రెండు బిల్లులను సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడతారు. అలాగే 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ సమగ్ర శిక్ష (టీఎసఎస్) ఆడిట్ రిపోర్టుతోపాటు అదే కాలానికి సంబంధించి పీఎంశ్రీ ఆడిట్ రిపోర్టును కూడా సీఎం సభ ముందు ఉంచుతారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్, వేతన నిబంధనలకు సంబంధించిన రెండు బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెడతారు.

పంచా యతీరాజ్ చట్టసవరణ బిల్లుతోపాటు ఎంపీపీ, జడ్‌పీపీలకు సంబంధించి ఇటీవల ప్రచురించిన గెజిట్‌ను ఆ శాఖ మంత్రి సీతక్క సభ ముందు ఉంచుతారు.








## కోతులు కుక్కల బెడద నుంచి గ్రామానికి త్వరలో విముక్తి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా ఉండడంతో సర్పంచిగా గెలిచిన తర్వాత గ్రామంలో కోతులు, కుక్కలు లేకుండా చేస్తా అన్న మాట నిలబెట్టుకుంటున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈరోజు కోతులు పట్టేవారిని పిలిపించి మాట్లాడారు వారు రెండు మూడు రోజుల్లో వచ్చి కోతులు కుక్కలు పట్టే కార్యక్రమం చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధ్వంసమైన పైపులైన్లు, మరుగుదొడ్ల పనుల ప్రారంభం

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్లు లకు నీటి సౌకర్యం సరిగా లేకుండా ధ్వంసమైన పైపులైను ఆదివారం









స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి దృష్టికి రాగా వాటిని పరిశీలించి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు, ఆసుపత్రి సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలని వసతులు కల్పించారు. 2,000 లీటర్ల సామర్థం గల వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గోని గాలయ్య, వార్డు సభ్యులు మందు గుల బాలకృష్ణ, పందుల యాదగిరి, సూరపెల్లి వెంకటేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్, చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గట్టుప్పల డిసెంబర్28(వార్త వేదిక సూర్య):** గట్టుప్పల్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న గట్టుప్పల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామల



యాదయ్య. అంతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మాదగాని వెంకటేష్ గౌడ్, వెల్మకన్నె సర్పంచ్ రావుల రమేష్ డిసిసి ఉపాధ్యక్షుడు దండు యాదగిరి రెడ్డి, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ భీమగాని మల్లేష్, నామని బుచ్చయ్య, సింగిల్ విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు, చెరుపల్లి సత్యనారాయణ, మోదుగు బాల్రెడ్డి, వార్డు సభ్యులు పెదగాని నరేందర్, పున్న శివ, లడే యాదయ్య,చెరుపల్లి వెంకటేశం,మొద్దు గణేష్ ఇడం గణేష్, అబ్బాస్, ఆంజనేయులు, పగిళ్ల యాదయ్య, కర్నాటి గణేష్, నామని వెంకటేశం నీళ్ల కుమార్, వెంకటేశం. పగడాల రాజు, నయీముద్దీన్. ,వేణు. ఇసుఫ్.శివ. నవీన్.జెల్ల శ్రీశైలం. శంకరప్ప భుజంగం. తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
www.vaarthavedhikasurya.com
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఉప్పల్ బీ ఆర్ ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని ఆంజనేయులు గౌడ్.**



**గుండాల, డిసెంబర్ 28 (వార్త వేదిక సూర్య):** నేటి నుంచి జరగనున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలల్లో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని ఉప్పల్ బీ ఆర్ ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ గణగాని ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం నాడు ఆయన విలేక రుతో మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడి రెండేళ్లు దాటిన తెలంగాణ ఉద్యమకారులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులపై శాసన సభ్యులు చర్చించాలన్నారు.

## ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

**-ఆరెగూడెం సర్పంచ్ పెరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్**

**తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేత సన్మానం స్వీకరించి, మేమోటో స్వీకరణ**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :**
ముదిరాజ్ లు రాజకీయంగా ఎదగాలని ఆరేగూడెం సర్పంచ్ పెరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా గెలిచిన ముదిరాజ్ సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం ఆలేరు లోనీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ చేత వారు సన్మానం స్వీకరించి,మెమోటో అందుకున్నారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ముదిరాజు లు రాజకీయంగా ఎదగాలని అన్నారు.ఏండ్ల నాటి నుండి ముదిరాజులు రాజకీయంగా వెనుకబడి పోతున్నారని,ఇప్పటికైనా ముదిరాజ్ జాతి మేల్కొని అవకాశం ఉన్న చోట్ల రాజకీయ రంగ ప్రవేశం చేయాలని,ప్రజా ప్రతినిధులుగా గెలవాలని అన్నారు.మన జనాభా పరంగా మనం ఉన్న పార్టీల్లో మన సీట్లు కొట్లాడి తెచ్చుకుందాం అని అన్నారు. ముదిరాజ్ సర్పంచ్ గా గెలించినందుకు నా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు చేస్తూ,నా ముదిరాజు జాతి నుండి కొత్త తరం నాయకులను తయారు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.గెలిపించిన ప్రజల కోసం పని చేస్తూనే జాతినీ అభివృద్ధి పరచుకోవడం కూడా ముఖ్యమే అని తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మోటకొండూరు, వార్త వేధిక సూర్య:**
మండలంలోని చందేపల్లి గ్రామంలోకాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ సందర్భంగా జెండా



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొట్ల సంజీవ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాక వరి ధాన్యం కొనుగోలు ఉప్పరగూడెం కేంద్రం ముగింపు

**నాంపల్లి డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య)**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఉప్పరిగూడెం గ్రామంలో హక వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఈరోజుతో ముగిసిందని హాక ఇంచార్జ్ డాక్టర్ జి ఇందిర, ఎం రాజలింగం లారీ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ తెలియజేశారు సన్నాల రైతులు 148, బస్తాలు 8499 క్వింటాలు 3.399 కేజీలు60 తెలియజేశారు.




దొడ్డు ధాన్యం రైతులు76 దొడ్లు 6,921 బస్తాలు 2768 క్వింటాల 40 కేజీలు రైతులు మొత్తం 223 బీపీ టు దొడ్లు కలిపి 6 వేల 168 సాయి నారాయణ పాల్వాయి రైస్ మిల్ మహావీర్ కురంపల్లి, సాయి లక్ష్మి గుమ్మడవెల్లి, మణికంఠ చండూర్ రైస్ మిల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు . వరి ధాన్యంలో పెళ్ళలు మరియు తలు పట్టిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నది. డాక్టర్ గాలెంక విజయ్ కుమార్, భవాని, బూచప్పమ్మ, వెంకటమ్మ, హామాలీలు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. బాల్యం అమూల్యమైనది

**లండన్ సోలిహుల్ కౌన్సిలర్ శేషేంద్ర శేషు భట్టర్.**

**స్టేట్ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రాథోడ్.**



**నల్లగొండ , డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య ):**
నల్గొండ పట్టణంలోని ఎస్ వి హై స్కూల్ పాఠశాలలో చదివిన 1996- 97 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ బ్యాచ్ కి చెందిన 10 వ తరగతి విద్యార్థులు దాదాపు 30 మంది వివిధ రంగాలలో వివిధ దేశాల్లో స్థిరపడిన వాళ్లందరూ ఒక దగ్గరికి చేరి బాల్య స్మృతులను నెమరు వేసుకొని 28 సంవత్సరాల తర్వాత మొదటి సారిగా కలుసుకోవడం అందరిని కూడా అద్భుత ఆశ్చర్య ఆనందాన్ని చ్చింది. ఈ కార్యక్రమానికి ఒకప్పుడు భారతదేశాన్ని దాదాపు 200 సంవత్సరాల పాటు పరిపాలించిన బ్రిటిష్ దేశంలోని సోలెహుల్ మెట్రోపాలిటన్ సిటీ బ్యూరోపాలిస్తున్న కౌన్సిలర్ శేషేంద్ర భట్టాచార్య పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా పూర్వ విద్యార్థి శ్రీనివాస్ రాథోడ్ స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. బాల్యం మరుపురానిదని అమూల్యమైనదని తిరిగి రానిదని దాన్ని కల్మషం లేని పిల్లలకు అదేవిధంగా అందించడంలోనే మహా అద్భుతం ఉంటుందని అప్పుడే వారు మానసికంగా, శారీరకంగా ఎదిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. కానీ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల తమ కోరికలను తమ పిల్లలతో భర్తీ చేయాలనుకోవడం కోరుకోవడం తప్పు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన భూదాన్ పోచంపల్లి మండల జడ్పిటిసి శ్రీ కరుణాకర్ రెడ్డి, సిబిఐటి మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ యాదగిరి, మిర్యాలగూడ పట్టణంలోని గ్రీన్ హుడ్ పబ్లిక్ కరస్పాండెంట్ చంద్రకళ, సాఫ్ట్వేర్ ఎథిక్ రిస్క్ మేనేజర్ విజయ్ చంద్ర రెడ్డి, హెచ్డిఎఫ్సి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, పండిత్, సత్తిరెడ్డి, దుర్గేష్, జి సునీత,లక్ష్మీ శిల్ప సౌజన్య ,పద్మజ మంచుకొండ, ఎన్ సునీత, అంజలి, కవిత, కళ్యాణి తదితరులు పాల్గొని వారి అనుభూతులను పంచుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో స్నేహితులు బ్యాచ్ మెంట్ కీ.శే.కేశవులు, కీర్తిశేషులు జగదీష్, మా విద్యాప్రదాత, నల్గొండ జల సాధన సమితి అధ్యక్షులు కొండకింది చిన్న వెంకటరెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ గీతాపన, తెలంగాణ రాష్ట్ర గేయంతో ప్రారంభించి అధ్యంతం ఆటపాటలతో కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరం కలిసి పూర్వ విద్యార్థుల నిధిని ఏర్పాటు చేసుకొని విద్యాపరంగా అవసరమైన వారికి సహాయం కోసం నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు.

## జీవో నెంబర్ 252ను సవరించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**దండెంపల్లి సత్తయ్య సీపీఎం పట్టణ కార్యదర్శి**

**నల్లగొండ,డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):**
జీవో నెంబర్ 252ను సవరించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటన లో తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం 252 జీవో ద్వారా జర్నలిస్టులను వర్గీకరించాలని భావించింది. రిపోర్టర్లకు అక్రెడిటేషన్, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో సాధారణ జర్నలిస్టులు. డెస్క్ జర్నలిస్టులతోపాటు చిన్న, మధ్యతరహా పత్రికలు అక్రెడిటేషన్లను కోల్పోతుండటంతో వందలాది మంది వర్కింగ్ జర్నలిస్టులు నష్టపోతున్నారు. ఈ జీవోను సవరించి, అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, చిన్న మధ్యతరహా పత్రికలను అదుకోవాలని సీపీఐ (ఎం) నల్లగొండ పట్టణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.రాష్ట్రంలో జర్నలిస్టులకు కనీస భద్రత, సంక్షేమం లేదు. ఆరోగ్య బీమా అమలు కావడంలేదు. హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందడంలేదు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో, విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో తీవ్ర జాప్యం చేస్తున్నది. ఈ నేపథ్యంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది.ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమంపై



కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించింది. తక్షణమే జర్నలిస్ట్ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.



## బాత్క అంజయ్య మృతి తీరని లోటు నేతాల రాజు

**పదివేలు ఆర్థిక సహాయం చేసిన నేతల రాజు**

**నాయకుడు అంటే కేవలం ఓట్లతో గెలిచేవాడు కాదు**

**ప్రజల కష్టాల్లో పాలుపంచుకుని వారి గుండెల్లో గెలిచేవాడు**

**నాంపల్లి, డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బాత్క అంజయ్య నిన్న సాయంత్రం అకాల మరణం చెందడం పట్ల నేతాల రాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంజయ్య మరణవార్త విన్న వెంటనే ఆయన నివాసానికి చేరుకున్న నేతాల రాజు, అంజయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య మరణం గ్రామ ప్రజలకు మరియు వారి కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. బాధాతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన వంతు సామాజిక బాధ్యతగా పదివేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి రఘు నందన్, నేతల శ్రీశైలం, దూదిమెట్ల నరేష్ ,నేతల పాండు, నేతల అగ్గిరాజు, దూదిమెట్ల వెంకటయ్య, దూది మెట్ల గణేష్,. శివ కుమార్ జిల్లా నరసింహ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## గడ్డి అక్కమ్మ మరణించడం చాలా బాధాకరం

**- గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి**

**నాంపల్లి డిసెంబర్ 28(వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీ లక్ష్మణపురం గ్రామానికి చెందిన గడ్డి అక్కమ్మ మరణించిన విషయం తెలుసుకున్న లింగోటం గ్రామ సర్పంచ్ ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి గారు గ్రామానికి చేరుకొని మృతురాలు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియజేశారు. వీరితో పాటు వార్డు సభ్యులు నల్లపు



వెంకటేశ్వర్లు, కీత హరినారాయణ , మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, మాజీ వార్డు మెంబర్ గడ్డి పుల్లయ్య, సురిగి నరసింహ గ్రామ పెద్దలు దుబ్బ జనార్ధన్, కొమ్ము రామస్వామి, గజ్జల లక్ష్మయ్య,తదితరులు ఉన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దోసర్ల అంజమ్మ – కీర్తిశేషులు నరసింహ దంపతుల కుమారుడు దోసర్ల కర్ణసాగర్ –జ్యోతి దంపతుల కూతుర్లు సింధు, అఖిల కుమారుడు శ్రీధర్ ల నూతన పట్టువస్త్రలంకరణ మహోత్సవ కార్యక్రమం జైహింద్ ఫంక్షన్ హాల్‌లో వారి వస్త్రలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ శ్రీమతి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, 1వ వార్డ్ మెంబర్ బల్గూరి శివ, ఎండి యూసుఫ్,



గునిగంటిరాజు, మారగోని శంకర్, కొండ్రెడ్డి యాదయ్య, బల్గూరి నవీన్, గొల్లూరి వెంకటేష్, ఈసం శివకుమార్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడినీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల

**గట్టుప్పల డిసెంబర్28.వార్త వేదిక సూర్య:**
గట్టుప్పల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య తల్లి ఇటీవల మరణించడంతో మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్,పున్న ఆనంద్, జూలూరి పురుషోత్తం,చిలుకురి ఆంజయ్య,చేరుపల్లి కృష్ణ, నేలాంటి వెంకటేశం, కర్నాటి శ్రీనివాస్,కర్నాటి అబ్బయ్య, అయోధ్య,తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**నల్లగొండ, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు ( శ్రీనగర్ కాలనీ) కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆదివారం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ పార్టీ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం క్లీనింగ్ చేయించిన సర్పంచ్ రావుల స్వప్న రమేష్

**గట్టుపల్, డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):**
గట్టుపల్ మండలంవెల్మకన్నె గ్రామంలో సంక్రాతి పండగ సందర్భంగా క్రీడాలు నిర్వహించేందుకు గట్టుప్పల్ రోడ్‌కు ఉన్న క్రీడా మైదానం గడ్డి



మరియు చెట్లు ఉండడం తో నూతన సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మైదానం క్లినింగ్ చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ యువత విద్యా తో పాటు క్రీడల్లో రాణించాలని వారికి మా సహకారం ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గంగన బోయిన మహేష్ వార్డు నెంబర్లు టేకుమడ్ల శ్రీరాములు భీమనపల్లి అచ్చయ్య.చలమల యాదగిరి రెడ్డి. రావుల ఎల్లప్ప. భీమనపల్లిశంకర్ దెందే జంగయ్య. దోటి మల్లికార్జున్. వరుకుప్పల వెంకటేశం.భీమనపల్లి రాజు కంపే శ్రీశైలం. వల్లూరి మల్లేష్. దోటి లచ్చులు.గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు.

## మావోయిస్టు నేత పాక హనుమంతుకు నివాళులర్పించిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ,డిసెంబర్ 28 (వార్తా వేదిక సూర్య):** చత్తీస్గడ్ ఎన్ కౌంటర్లో మరణించిన మావోయిస్టు నేత పాక హనుమంతు పార్థివ దేహానికి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదివారం పుల్లెంల గ్రామంలో పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**